

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028



పేదల జీవితాల్లో వెలుగులు నింపిన వైయస్సార్





Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 192 పేజీలు - 08 వెల - 05/- గురువారం 09-07-2026


## ఏపీ విద్యార్థులకు శుభవార్త.. డైట్ ఛార్జీలు 10% పెంపు

పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలని కంపెనీలకు సీఎం ఆదేశం

- హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు 10 శాతం డైట్ ఛార్జీల పెంపు
- రూ. 100 కోట్లతో హాస్టళ్లు, గురుకులాల మరమ్మతులు
- ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు, మెరుగైన వసతులకు సీఎం ఆదేశం
- ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని సూచన
- కనీస మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని సూచన



ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి అందించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ పెంపును వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలన్న ఆర్థిక శాఖ సూచనను సీఎం తిరస్కరించారు. ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే పెంపు అమల్లోకి రావాలని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్య ద్వారానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల జీవితాల్లో మార్పు వస్తుందని, అందుకే వారికి అన్ని విధాలా మెరుగైన అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.



## ఇరాన్ నన్ను హత్య చేయాలని చూస్తోంది

: ట్రంప్ సంచలన ఆరోపణలు


● ఇరాన్ మొదటి టార్గెట్ తానేనన్న ట్రంప్ ● 47 ఏళ్లుగా ఇరాన్ వైఖరి మారలేదన్న అమెరికా అధ్యక్షుడు ● ప్రస్తుత నాయకత్వం కాస్త హేతుబద్ధంగా ఉందని వ్యాఖ్య ● ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తామని హెచ్చరిక ● చర్చలు జరిపి సమయం వృథా అని వ్యాఖ్య

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్ర పన్నే అవకాశం ఉందని, తాను వారి 'నంబర్-1 టార్గెట్'నని అన్నారు. అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. గత 47 ఏళ్లుగా ఇరాన్ అదే విధమైన వైఖరిని కొనసాగిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న నాయకత్వం గతంతో పోలిస్తే కొంత హేతుబద్ధంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు.

## ఈ ఉచిత పథకాలు

ఎవరడిగారు? తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

● కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు సందేహాలు ● శాసనసభ ఆమోదం లేకుండా ప్రజాధనం పంపిణీపై ప్రభుత్వానికి ప్రశ్నలు ● ఉద్యోగుల జీతాలు, బిల్లులు పెండింగ్‌లో ఉండగా ఉచితాలపై ఆగ్రహం ● నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు తీవ్ర సందేహాలను వ్యక్తం చేసింది. శాసనసభ ఆమోదం లేకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల (జీవోల) ద్వారా ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ పథకాలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ బుధవారం విచారించారు. చట్టసభ ఆమోదం లేకుండా ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246లకు విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఈ పథకాలకు సంబంధించి జారీ చేసిన 8 జీవోలను రద్దు చేయాలని కోరారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతాది 2లో

## వైఎస్సార్ 77వ జయంతి..

ఇడుపులపాయలో నివాళి అర్పించిన జగన్, విజయమ్మ

● వైఎస్సార్ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన వైసీపీ శ్రేణులు ● ఇడుపులపాయలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జగన్, విజయమ్మ, భారతి ● హాజరైన వైసీపీ నేతలు, అభిమానులు

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో వైసీపీ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు



'మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం'..

## కిషన్ రెడ్డిపై భట్టి ఫైర్

- తాడిచెర్ల-2పై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు
- కొత్త కేటాయింపు కాదన్న డిప్యూటీ సీఎం
- 2013లోనే యూపీఏ సింగరేణికి కేటాయించిందని వెల్లడి
- మైనింగ్ లీజు అనుమతులు ఆలస్యమయ్యాయని విమర్శ
- అన్ని సింగరేణి గనులు సంస్థకే ఇవ్వాలని డిమాండ్



తెలంగాణలో తాడిచెర్ల-2 కోల్ బ్లాక్ అంశం రాజకీయంగా వేడెక్కింది. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వేలం లేకుండానే ఈ బొగ్గు గనిని సింగరేణికి కేటాయించిందన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇది కొత్త కేటాయింపు కాదని, రాష్ట్ర ప్రభుత్వం పోరాడి అనుమతులు తెచ్చుకుందని పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. తాడిచెర్ల-2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంతోషకరమేనని చెప్పారు.

త్వరలో ఆయిల్‌పామ్ కాంప్లెక్స్

## ప్రారంభం

- ప్రయివేటురంగంలో ఖమ్మంలో ఏర్పాటు
- సీఎంతో భేటీ అయిన
- గోద్రేజ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు



హైదరాబాద్ :- తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ఆయిల్‌పామ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్(కార్పొరేట్ వ్యవహారాలు) రాకేష్ స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి తెలిపారు. బుధవారం వారు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎమ్‌సీహెచ్చార్డీ)లోని బోధి పెవిలియన్‌లో సీఎం ఏ రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గోద్రేజ్ ప్రతినిధులు తమ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. రాష్ట్రంలో తొలిసారిగా ఖమ్మం జిల్లాలో ప్రయి వేటు సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు.

మిగతాది 2లో

నాకు మంత్రి పదవి ఇవ్వండి..

## నీళ్లు తెచ్చి చూపిస్తా



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్
- మూడు నెలలు మంత్రి పదవి ఇస్తే కాళేశ్వరం నీళ్లు తెస్తానన్న హరీశ్
- విఫలమైతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని ప్రకటన
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టులో కాంగ్రెస్ అవినీతికి పాల్పడిందని ఆరోపణ

కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు.

## ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు..

● బుసాన్‌లో హ్యోసంగ్ ప్రతినిధులతో లోకేశ్ భేటీ ● కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ క్లస్టర్ ప్రతిపాదన ● ఏపీలో ఆర్అండ్‌డీ, ఇన్నోవేషన్ సెంటర్ కోరిన మంత్రి ● దక్షిణ భారత తయారీ క్లస్టర్‌పై ప్రత్యేక ప్రతిపాదన ● కుప్పంలో రూ.900 కోట్ల ప్లాంట్‌ను గుర్తు చేసిన హ్యోసంగ్



దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్.. ప్రముఖ హ్యోసంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌వేర్ తయారీ రంగాన్ని మరింత విస్తరించేలా

## అహోబిలంలో పొలిటికల్ హైటెన్షన్

: భూమా అఖిలప్రియ వర్సెస్ గంగుల నాని

- ఆలయ తలనీలాల వ్యవహారంలో అఖిలప్రియకు ముడుపులు అందుతున్నాయన్న గుంగుల నాని
- ఆరోపణలు నిరూపించాలంటూ అఖిలప్రియ సవాల్




మిగతాది 2లో

## ‘మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం’..

# కిషన్ రెడ్డిపై భట్టి ఫైర్

ఇది కొత్త కేటాయింపు కాదని, రాష్ట్ర ప్రభుత్వం పోరాడి అనుమతులు తెచ్చుకుందని పేర్కొన్నారు. మీడియాతో



మాట్లాడిన భట్టి విక్రమార్క.. తాడిచెర్ల-2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంతోషకరమేనని చెప్పారు. అయితే ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాస్తవాలను దాస్తున్నారని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తాడిచెర్ల-2 బొగ్గు గనిని 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని భట్టి తెలిపారు. అలాంటప్పుడు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్తగా కేటాయించింది ఏంటని ప్రశ్నించారు. బ్లాక్ కేటాయించినప్పటికీ మైనింగ్ లీజుకు అవసరమైన అనుమతులు మాత్రం ఇవ్వలేదని చెప్పారు. కొత్త చట్టం ప్రకారం తాడిచెర్ల-2ను సింగరేణికి ఇవ్వబోమని కేంద్రం చెప్పిందన్నారు. అయితే ఆ చట్టం అమల్లోకి రాకముందే ఈ బ్లాక్ సింగరేణికి కేటాయించిన విషయాన్ని తాము ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పోరాడటంతో చివరకు అనుమతులు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా అనుమతులు ఇచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణపై నిజంగా బీజేపీకి ప్రేమ ఉంటే సింగరేణి పరిధిలో ఉన్న అన్ని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. అదే తెలంగాణ ప్రయోజనాలను కాపాడే నిర్ణయమవుతుందని అన్నారు.

# త్వరలో ఆయిల్‌పామ్ కాంప్లెక్స్ ప్రారంభం

బుధవారం వారు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎమ్‌సీహెచ్చార్డీ)లోని బోధి



పెవిలియన్‌లో సీఎం ఏ రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గోద్రేజ్ ప్రతినిధులు తమ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. రాష్ట్రంలో తొలిసారిగా ఖమ్మం జిల్లాలో ప్రయి వేటు సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనిపై పలు కీలక అంశాలపైన చర్చలు జరిపారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టు బడితో ఏర్పాటువుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం , సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమి ని గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గోద్రేజ్ సంస్థ ప్రతినిధులు సీడ్ గార్డెన్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని సీఎంను కోరారు. అలాగే ప్రాసెసింగ్ మిల్ కోసం రాహదారిని విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని ఆదేశించారు.

మా దేశం రండి : సీఎం రేవంత్‌రెడ్డి బృందాన్ని ఆహ్వానించిన కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్

కెనడా-తెలంగాణ మధ్య వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణల రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించేం దుకు తమ దేశం రావాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి బృందాన్ని కెనడా హైకమిషనర్ టు ఇండియా క్రిస్ కూటర్ ఆహ్వానించారు. బుధవారం నాడాయన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు వ్యాపార అంశాలపై చర్చలు జరిపారు. సీఎం కూడా రాష్ట్రంలో కెనాడా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు రావాలని కోరారు. మౌలిక వసతుల ప్రాజెక్టులు, పట్టణాభివృద్ధి కార్యక్రమాలు, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల్లో కెనడా భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ-కెనడా మధ్య పెరుగుతున్న పారిశ్రామిక, ఆర్థిక సంబంధాలను గుర్తుచేసుకున్నారు. ఫిరాన్ టెక్నాలజీ గ్రూప్ హైదరాబాద్‌లో తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం, సీఐబీసీ హైదరాబాద్‌లో తన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ప్రారంభించడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ హైదరాబాద్‌కు చెందిన సీటీఆర్ ఎల్ఎస్(ఙతీశ్రీూ) డేటా సెంటర్స్ తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుని ఒక బిలియన్ కెనడియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడాన్ని సీఎం స్వాగతించారు. అలాగే తెలంగాణ ఐటీ, లైఫ్ సైన్సెస్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో సాధించిన పురోగతిని ఈ సందర్భంగా ఆయన క్రిస్ కూటర్ బృందానికి వివరించారు. ఫార్చ్యూన్-500 కంపెనీల గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జీసీసీలు) హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. సౌర విద్యుత్ విస్తరణ, హరిత ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలపై చర్చించారు. కెనడాకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో మల్టీ-యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న తెలంగాణ రెండో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పాల్గొనాలని కెనడా కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యా సంస్థలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఐటీ,ఈ అండ్ సీ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్‌రెడ్డితో ?గుట్ట పాలక మండలి భేటీ

యాదగిరి గుట్ట దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన నూతన పాలక మండలి చైర్మెన్, సభ్యులు... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో వారు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలక మండలికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ భేటీలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బోర్డు చైర్మెన్ ఎం. సత్యనారాయణరెడ్డి, సభ్యులు ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖ, విజయరాజం, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, డా మల్లయ్య, స్వాతి కాంతమనేని, ఎం. రాఘవేందర్‌రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ తదితరులున్నారు.

# ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు..

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌వేర్ తయారీ



రంగాన్ని మరింత విస్తరించేలా పలు కీలక ప్రతిపాదనలు చేశారు. కుప్పంలో హ్వాసంగ్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినందుకు కంపెనీ ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. అదే ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపొనెంట్, మెటీరియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో దిగుమతులపై ఆధారపడటం తగ్గడంతో పాటు ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని వివరించారు. ప్రీమియం బ్రాండ్ల కోసం పెర్ఫార్మెన్స్ టెక్నాలజీ, ఏఐ ఆధారిత కస్టమైజేషన్, సస్టెయినబుల్ మెటీరియల్స్‌పై పరిశోధనలు జరిగే నెక్స్ట్ జనరేషన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్అండ్‌డీ, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్‌ను కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు సేవలందించేలా సమగ్ర దక్షిణ భారత తయారీ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఇందులో కుప్పంలో ప్రధాన కార్యాలయం, తిరుపతిలో విడిభాగాల తయారీ కేంద్రం, విశాఖపట్నంలో డిజైన్, కార్పొరేట్, లాజిస్టిక్స్ విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే హ్వాసంగ్ ఫుట్‌వేర్‌కు చెందిన టైర్-1, టైర్-2 విక్రేతలతో ఏపీలో సప్లయర్ సమావేశం నిర్వహించాలని కోరారు. సమావేశంలో హ్వాసంగ్ కార్పొరేషన్ బిజినెస్ సీఈవో హెయో సియోంగ్-రియోంగ్ స్పందించారు. కుప్పంలో రూ.900 కోట్ల పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ నాన్-లెదర్ ఫుట్‌వేర్ ప్లాంట్‌ను ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. అడిడాస్‌తో పాటు పలు అంతర్జాతీయ బ్రాండ్లకు ఓఈఎం సరఫరాదారుగా ఉన్న ఈ ప్లాంట్‌లో ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూలను తయారు చేయనున్నట్లు చెప్పారు. మొదట ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని ఉత్పత్తి ప్రారంభిస్తామని, తర్వాత దేశీయ మార్కెట్‌కు కూడా విస్తరిస్తామని వెల్లడించారు. పుణే, చెన్నై, అనంతపురం జిల్లా గూడపల్లిలో ఆటో విడిభాగాల తయారీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

### ఇరాన్ నన్ను హత్య చేయాలని చూస్తోంది

ఇరాన్‌తో కొనసాగుతున్న చర్చలు ఇక ప్రయోజనం లేవని ట్రంప్ స్పష్టం చేశారు. “ఈ రాత్రే ఇరాన్‌పై మళ్లీ తీవ్ర దాడులు చేస్తాం. వారు రోజూ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నారు” అని హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చర్చలు కొనసాగించాలని చర్చల బృందం భావిస్తే కొనసాగించవచ్చని, కానీ వాటిపై తనకు నమ్మకం లేదన్నారు. మరోవైపు, అమెరికా బుధవారం జరిపిన వైమానిక దాడుల్లో తమ సైన్యానికి చెందిన ఎనిమిది మంది సైనికులు మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్, బుషెహర్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయని పేర్కొంది. అమెరికా ఏకపక్ష దాడులతో ఒప్పంద ని బ ం ధ ,ˇ న ల న ు ఉల్లంఘించిందని ఇరాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# వైఎస్సార్ కు మరణం లేదు: షర్మిల

- తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన షర్మిల
- వైఎస్ అమలు చేసిన పథకాలు ప్రతి గడపకు అందాయని ప్రశంస
- ఆయన మరణం తట్టుకోలేక 700 మంది ఆయనతో పాటే వెళ్లిపోయారని వ్యాఖ్య

తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ‘వైఎస్సార్ లెజెండరీ లీడర్. ఆయనకు మరణం లేదు’ అని షర్మిల అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా కేవలం 5 ఏళ్లు మాత్రమే పని చేసినా... ఆయన చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి గడపకు అందాయని ప్రశంసించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి పథకాలను వైఎస్సార్ మనసు పెట్టి అమలు చేశారని తెలిపారు. ఆయన మరణాన్ని తట్టుకోలేక ఆ సమయంలో 700 మంది ఆయన వెంటే వెళ్లిపోయారని అన్నారు.



## నాకు మంత్రి పదవి ఇవ్వండి.. నీళ్లు తెచ్చి చూపిస్తా: హరీశ్

మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. తనకు మూడు నెలల పాటు నీటిపారుదల శాఖ బాధ్యతలు అప్పగిస్తే, కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లను ఆన్ చేసి ఎల్లంపల్లికి నీటిని తరలిస్తానని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఈ ప్రక్రియలో విఫలమైతే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సంచలన ప్రకటన చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టులో కాంగ్రెస్ నేతలు రూ.2,328 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అనుమతినిచ్చిందని, ఆ ఒప్పంద పత్రాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తాను చెబుతున్న విషయాలు అబద్ధమని తేలితే తన పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నదుల్లో నీటి లభ్యత ఉన్నప్పటికీ జలాశయాలను నింపడం లేదని, దేవాదుల పంపులను నడపడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో 90 శాతం చెరువులు ఎండిపోవడం ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. నిపుణుల సలహాలు, కేంద్ర ప్రభుత్వ అనుమతులతోనే తాము కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని, ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని హరీశ్ రావు సమర్థించుకున్నారు. తమ ప్రభుత్వంపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని, దీనికి కేసీఆర్, హరీశ్ రావులే బాధ్యులని జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ఇవ్వడం, అలాగే సీబీఐ విచారణకు డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో హరీశ్ రావు ఈ విధంగా ఎదురుదాడికి దిగారు.

### ఈ ఉచిత పథకాలు ఎవరడిగారు?:

## తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

“ఉద్యోగులకు జీతాలు ఆలస్యమవుతున్నాయి, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణ పరిహారం వంటివి పెండింగ్‌లో ఉన్నాయి, నిధుల కోసం ప్రభుత్వ భూములను విక్రయిస్తున్నారు. మరోవైపు రాష్ట్రం అప్పుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?” అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు ఉంటే ఉచితాలు ఇవ్వవచ్చుని, కానీ చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని హితవు పలికింది. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ఇప్పటివరకు రూ.13,484 కోట్లు ఖర్చు చేశారని, కాగ్ నివేదికల ప్రకారం సుమారు రూ.90 కోట్లు అనర్హులకు అందాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం, నాలుగు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. అయితే, ఈ పథకాలపై తక్షణ స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది.

# అహోబిలంలో పొలిటికల్ హైటెన్షన్

నంద్యాల జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అహోబిలం వేదికగా రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. అహోబిలం ఆలయ తలనీలాల వ్యవహారంలో ఆరోపణలు, సవాళ్లతో స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వైసీపీ నేత గంగుల బ్రిజేంద్రరెడ్డి అలియాస్ నాని మధ్య పొలిటికల్ వార్ పీక్స్‌కు చేరింది. తలనీలాల కాంట్రాక్ట్ వ్యవహారంలో అఖిలప్రియకు భారీగా ముడుపులు అందుతున్నాయని, ఇటీవల అవి అందకపోవడంతోనే ఆమె తలనీలాల తరలింపును అడ్డుకున్నారంటూ గంగుల నాని సంచలన ఆరోపణలు చేశారు. గంగుల నాని చేసిన అవినీతి ఆరోపణలపై అఖిలప్రియ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలంటూ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. “నీ దగ్గర నిజంగానే ఆధారాలు ఉంటే అహోబిలం రా. అక్కడే తేల్చుకుందాం. తలనీలాల వ్యవహారంలో నా ప్రమేయం ఉన్నట్లు రుజువైతే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా” అంటూ సవాల్ విసిరారు. అన్నట్లుగానే అఖిలప్రియ తన అనుచరులతో కలిసి అహోబిలం చేరుకున్నారు. ఒకవేళ గంగుల నాని చర్చకు రాకపోతే, నేరుగా ఆయన ఇంటికే వెళ్లి నిలదీస్తానని స్పష్టం చేయడంతో ఉత్కంఠ మరింత పెరిగింది. మరోవైపు ఎమ్మెల్యే విసిరిన ఛాలెంజ్‌పై గంగుల నాని కూడా వెనక్కి తగ్గలేదు. తాను చేసిన ప్రతి ఆరోపణకూ కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. అఖిలప్రియకు ముడుపులు అందిన వ్యవహారానికి సంబంధించి తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇరువర్గాలు పంతాలకు పోవడంతో నంద్యాల జిల్లాలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# వైఎస్సార్ 77వ జయంతి..

### ఇడుపులపాయలో నివాళి అర్పించిన జగన్, విజయమ్మ

సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో వైసీపీ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని వైసీపీ అధినేత జగన్ కడప జిల్లా ఇడుపులపాయకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ ఘాట్‌ను సందర్శించి, అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం తన తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతితో పాటు వైసీపీకి చెందిన ముఖ్య నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అంజలి ఘటించారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని వైసీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు చోట్ల రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు.

### ఏపీ విద్యార్థులకు శుభవార్త..

# డైట్ ఛార్జీలు 10% పెంపు

అందుకే వారికి అన్ని విధాలా మెరుగైన అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ శాఖల సమీక్షలో ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. హాస్టళ్ల స్థానంలో మరిన్ని గురుకులాలు నిర్మించాలని, హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల మరమ్మత్తులకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులైన ఇంటర్ విద్యార్థులకు పైలట్ ప్రాజెక్టు కింద ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే సంక్షేమ విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణకు ప్రత్యేక వైద్య విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు. పొగాకు కొనుగోళ్లపై కూడా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కిలోకు రూ.200 కనీస మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని కంపెనీలను ఆదేశించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోళ్లు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టొద్దని హెచ్చరించారు. టొబాకో బోర్డు పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, రైతుల నమ్మకాన్ని దెబ్బతీసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అయితే అవసరానికి మించి పొగాకు సాగు కావడం, ఎగుమతులు తగ్గడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని అధికారులు, కంపెనీల ప్రతినిధులు సీఎంకు వివరించారు.

# పుసులూరు, రేమడూరు గ్రామాల్లో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోల విస్తృత పర్యటన

### పలు అభివృద్ధి పనుల పరిశీలన.. ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మండల పరిధిలోని పుసులూరు మరియు రేమడూరు గ్రామాలలో బుధవారం (లేదా నిన్న) మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి.ఎన్.ఎస్. రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నగేష్ సంయుక్తంగా విస్తృత పర్యటన చేపట్టారు. గ్రామాల్లో సాగుతున్న పలు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామాల్లో 'స్వచ్ఛ రథం', 'స్వచ్ఛపదం', మరియు 'ఎస్.ఐ.ఆర్' ప్రోగ్రామ్‌లకు సంబంధించిన పనుల పురోగతిని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అలాగే తడి, పొడి చెత్త నిర్వహణకు సంబంధించిన ఎస్.డబ్ల్యూ.పి.సి (రాబొజ) షెడ్ల నిర్వహణను, కాల్వల పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజల ప్రశ్నలు – అధికారుల సూచనలు గ్రామ సభ తరహాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడారు. నూతన పెన్షన్ల మంజూరు ప్రక్రియ, అర్హతలకు సంబంధించిన వివరాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వారు సానుకూలంగా స్పందించి అక్కడికక్కడే అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఎంపీడీవో జి.ఎన్.ఎస్. రెడ్డి పేర్కొన్నారు. హాజరైన ప్రముఖులు: ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి (ఈవోపీఆర్డీ/పీడీఓ) భాగ్యలక్ష్మి, స్వర్ణ, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ మాసోత్సవము . 01.07.2026 నుండి 31.07.2026 వరకు నిర్వహణ.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జాతీయ డెంగ్యూ మాసోత్సవము సందర్భంగా భారీ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు.

నంద్యాల జిల్లా నంద్యాల పట్టణము, ప్రతి ఏటా జులై 01 వ తేదీ నుండి జులై 31 వ తేదీ వరకు జరుపుకునే జాతీయ డెంగ్యూ మాసోత్సవము పురస్కరించుకుని ఈ రోజు నంద్యాల పట్టణము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించబడింది.

**ర్యాలీ వివరాలు.**

ఉదయం 9:00 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నుండి జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటరమణ , వైద్య సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, సుమారు 100 మంది పాల్గొన్నారు. బుధవారం ఉదయం 9.గంటలకు డెంగ్యూ నివారణకు "చెక్" "క్లీన్ " " కవర్ " వంటి 3 సులభమయిన ఆచరణ మార్గాలు పాటిస్తూ దోమల నిర్మూలన నినాదాలతో ర్యాలీ సాయిబాబా నగర్ ఆర్చి వరకు సాగింది.

**అవగాహన సదస్సు:**

ర్యాలీ అనంతరం ఆర్ ఆర్ నర్సింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన సదస్సులో డి ఎం ఓ సి. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని, ఈ దోమలు పగటిపూట కుడతాయని, నిల్వ ఉన్న మంచినీటిలో గుడ్లు పెడతాయని తెలిపారు. వ్యాధి లక్షణాలు: తీవ్ర జ్వరం, తలనొప్పి, కళ్ళ వెనుక నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, దద్దుర్లు. లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు:**

ప్రతి శుక్రవారం డ్రై డే ఉదయము 10 నిమిషాలు కేటాయించి ఇంట్లో, పరిసరాల్లో నీటి నిల్వలను పారబోయాలి. నీటి ట్యాంకులు, డ్రమ్ములు మూత పెట్టి ఉంచాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.

పగటిపూట దోమ తెరలు, దోమల నివారణ క్రీములు వాడాలి. పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి సి. చంద్రశేఖర్ రావు , ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కె ఎస్ పి శ్రీనివాసులు , డాక్టర్ ప్రసన్న, డెమో మల్లే పల్లె పామన్న, వెంకటేశ్వర రెడ్డి , వంశీ (ఎస్ యు ఓ) మరియు ఎం పి హెచ్ ఎ(ఎం), ఎం ఎన్ ఎం, ల్యాబ్ టెక్నీషన్స్ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని డెంగ్యూ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలు, పోస్టర్లు హెచ్ సి , వి వై పంపిణీ చేశారు.

# వైఎస్సార్ జయంతి వేడుకలు : ఘన నివాళులర్పించిన కాటసాని రామభూపాల్ రెడ్డి

### ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత: 29వ వార్డు శరిన్ నగర్‌లో వైభవంగా వేడుకలు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 77వ జయంతి వేడుకలు కల్లూరు అర్బన్ పరిధిలోని 29వ వార్డు శరిన్ నగర్‌లో ఘనంగా జరిగాయి. కర్నూలు యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల శివా రెడ్డి, వైఎస్ఆర్సిపి 29వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో జరిపారు.

**సంక్షేమ రథసారథి వైఎస్సార్: కాటసాని**

ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. "రైతు, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఆయన పాలన సాగింది. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీస్ రీఇంబర్స్‌మెంట్ వంటి ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మానవతావాది వైఎస్సార్" అని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

హాజరైన ప్రముఖులు:

ఈ ఘన నివాళి కార్యక్రమంలో కల్లూరు అర్బన్ మాజీ కార్పొరేటర్లు, మండల నాయకులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూనిట్ ఇంచార్జి సమావేశంలో పాల్గొన్న 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు



ప్రతినెల బుధవారం రోజున యూనిట్ పరిధిలో నిర్వహించే వార్డు స్థాయి టీడీపీ యూనిట్,కార్యకర్తల సమావేశాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు,నంద్యాల ఎమ్మెల్యే,న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ ఎం డి.ఫరూక్ , వారి కుమారులు ఎన్ ఎం డి.ఫిరోజ్, ఎన్ ఎం డి. ఫయాజ్ ఆదేశాల మేరకు ఈరోజు 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు వార్డు టీడీపీ ఇంచార్జి( యూనిట్ ఇంచార్జి) తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సార్ బీసీ కాలనీ పరివర్తన లైఫ్ సెంటర్లో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా ఎస్ ఆర్ బి సి కాలనీ నందు పరివర్తన



లైఫ్ సెంటర్లో అనాధ పిల్లలకి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి కి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సద్దల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుమంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి నాగేంద్ర, భరత్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన వైయస్సార్

మహానంది, పల్లె వెలుగు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత దివంగత



వైఎస్ రాజశేఖర రెడ్డి అని వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు కొమ్మ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ...అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొని యాడారు.పేదల ఆరోగ్యం కోసం 108 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ, విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్, పేదలకు ఉచితరేషన్ బియ్యం, ఉచిత కరెంట్, రైతులకు జలయజ్ఞం వంటి కార్యక్రమాలను ఎన్నో అమలు చేశారన్నారు.ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారన్నారు.రాజశేఖర్ రెడ్డి పాలన భావితరాలకి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు రఘు, కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు అన్నదానం

సిరివెళ్ల. జూలై 08 . (పల్లె వెలుగు ):సిరివెళ్ల (మండలం )ఎర్రగుంట్ల "ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం" నందు "ప్రధానమంత్రి మాతృత్వసురక్ష యోజన "కార్యక్రమం క్రింద గర్భిణీ స్త్రీలకు, స్థానిక డాక్టర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక గైనకాలజిస్ట్, ప్రత్యేక చికిత్సలు నిర్వహించడం జరుగుతుంది, ఈ చికిత్స లకు హాజరయ్యే, గర్భిణీ స్త్రీలకు, వారివెంట వచ్చు సహాయకులకు,"స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్"ఆధ్వర్యంలో భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ నెల భోజన



వసతి కి నంద్యాల వాస్తవ్యులు ముక్కమల్ల మహేష్ బాబు ధర్మపత్నిలక్ష్మి కుమారి వారి కుమారుడు జితేంద్ర కోడలు జ్యోతి,కుమార్తె అల్లుడు హారిక రిషిక్ ,ముక్కమల్ల గొల్ల శేఖర్ బాబు వారి ధర్మపత్ని విజయలక్ష్మి వారి కుమారులు కుమార్తె జగదీష్ మరియు శ్రీవిద్యలు సహకరించారు.

# శాంతిరాం విద్యాసంస్థలలో రక్తదాన శిబిరాలు..

పాణ్యం జులై 8 పల్లె వెలుగు : ఆర్జీఎం విద్యాసంస్థల అధినేత డాక్టర్ మిద్దె శాంతి రాముడు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం శాంతిరాం ఫార్మసీ కళాశాల, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ సెంటర్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాలను శాంతిరాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు . విద్యార్థుల్లో విద్యతో పాటు సేవాభావం, సామాజిక బాధ్యత, మానవతా విలువలను పెంపొందించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. శిబిరంలో కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారి నుంచి వైద్య నిపుణుల పర్యవేక్షణలో సురక్షితంగా రక్తాన్ని సేకరించారు. రక్తదానం అనంతరం దాతలకు అవసరమైన విశ్రాంతి, పానీయాలు మరియు వైద్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, డా. ఎం. శాంతిరాముడు గారి జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమంతో నిర్వహించడం ఆనందదాయకమని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు డాక్టర్ మధుసూదన్ చెట్టి, డాక్టర్ సుబ్రమణ్యం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు నాగరాజు, ఎల్లా సుబ్బయ్య, శాంతిరాం విద్యాసంస్థల ప్రతినిధులు శాంతిరాం మెడికల్ కాలేజీ వైద్యులు, సిబ్బంది, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.






# పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి: ఏఐటీయూసీ మండల కార్యదర్శి మహేష్

కొలిమిగుండ్ల, ( జూలై 8 పల్లె వెలుగు న్యూస్ )ప్రతినిధి :- కొలిమిగుండ్ల మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు,ఎదురవుతున్నాయని అన్నారు. తక్కువ వేతనాలతోనే కుటుంబాలను పోషిస్తున్న కార్మికులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల పరిశుభ్రత కోసం ఎండనక, వాననక విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారికి సకాలంలో జీతాలు అందకపోవడం,బాధాకరమన్నారు. పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి, భవిష్యత్తులో ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొనడం జరిగినది.




# ఈర్నపాడులో వైయస్ జయంతి వేడుకలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జులై 8: పేద రైతుల ఆరాధ్య దైవం, అందరూ పెద్దాయనగా పిలుచుకునే స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతు విభాగం రాష్ట్ర నాయకుడు పిట్టం పెద్దరామ సుబ్బారెడ్డి, రైతు విభాగం మండల కార్యదర్శి సిద్ధం మౌలాలి రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఎర్రం గోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ వైయస్ పాలనలో రైతుల కోసం చేసిన సంక్షేమాన్ని వారు కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో రైతుల కొరకు అమలు చేసిన ఉచిత కరెంటు విధానం, అన్నదాతలు ఎన్నడూ మర్చిపోలేరని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతు బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకున్నారని అన్నారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా ఈర్నపాడు గ్రామానికి చెందిన 5000 మంది రైతులకు నాలుగు కోట్ల రూపాయల రైతు బీమా పథకాన్ని అమలు చేయించారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా అమలు చేసిన పథకానికి సంబంధించి గ్రామంలో చాలా మంది రైతులకు పిఎం కిసాన్ ద్వారా నిధులు జమ కాలేదు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రెండుసార్లు తుఫాన్ తాకిడి కారణంగా పంటలు నీట మునిగిపోయి రైతులు నష్టాల పాలైనప్పటికీ, ప్రభుత్వం నుండి ఒక రూపాయి ఆర్థిక సాయం కూడా అందలేదని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం విజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తులసి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీరాములు, పల్లె మహేందర్ రెడ్డి,నాగేందర్ రెడ్డి, పిట్టం ప్రతాపరెడ్డి, తెలుగు రామకృష్ణ, కిట్టు,విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# భూభారతి' చట్టంతో అర్హులైన రైతులకు భూహక్కులు కల్పించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## భూ రికార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు




సూర్యాపేట జిల్లా ప్రతినిధి ।సూర్యాపేట జిల్లాలో భూభారతి చట్టం--2025 అమలును వేగవంతం చేసి అర్హులైన రైతులకు భూహక్కులు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ప్రజా న్యూస్ నెట్‌వర్క్ కథనం ప్రకారం నూతనకల్ తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 15 గ్రామాలకు చెందిన 2,960 ఎకరాల భూ ఫైళ్లను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. రీ-సర్వే ప్రక్రియతో పాటు భూ వివరాల నమోదును పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో వేణు మాధవరావు, తహశీల్దార్ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# చెత్తను మున్సిపల్ వాహనానికే ఇవ్వండి

**● కర్నూలు నగర ప్రజలకు కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి ● స్వచ్ఛ నగర నిర్మాణానికి ప్రజలు తోడ్పడండి ● పైప్‌లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టాలి**





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఇంటి నుంచి వెలువడే తడి, పొడి వ్యర్థాలను బాధ్యతాయుతంగా నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకే అప్పగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన బంగారుపేట, భాగ్యనగర్, పందిపాడు, ముజఫర్ నగర్, ఎస్టిబిసి కళాశాల ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ముజఫర్ నగర్ నందు పైప్‌లైన్ లీకేజీ సమస్యను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళగా, కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా టిజెఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా పిజిఆర్‌యస్ ఫిర్యాదు ప్రాంతాన్ని పరిశీలించి, అర్జీదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటి చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో, కాలువల్లో లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఇంటింటికి వచ్చే మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు దోమలు, ఈగలు, దుర్వాసన, వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ చేపడుతున్న సిబ్బందికి ప్రజలు సహకరించి వ్యర్థాలను నేరుగా వాహనాలకే అందించాలని కోరారు. స్వచ్ఛ నగర నిర్మాణం కేవలం నగరపాలక బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుందని కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. నగర పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యతను నిర్వర్తించి స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన కర్నూల్ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇంస్పెక్టర్‌లు అనిల్ కుమార్, ఎంజల్, లోకేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యపు పరాకాష్ట: 'త్రీ-ఫేస్' లేదు.. చుక్క నీరు రాదు.. కాలనీవాసుల తీవ్ర ఆగ్రహం!

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ, కనీస బాధ్యత మరిచి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారుల తీరుపై శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీవాసులు నిప్పులు చెరుగుతున్నారు. గత రెండు రోజులుగా కాలనీలో త్రీ-ఫేస్ కరెంట్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు నరకప్రాయమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. కేవలం సింగిల్ ఫేస్ కరెంట్ మాత్రమే ఇస్తూ.. మోటార్లు నడవడానికి అవసరమైన త్రీ-ఫేస్ సరఫరాను గాలికొదిలేయడం అధికారుల ఘోర నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.




మూలపడ్డ మోటార్లు.. నీటి చుక్క కోసం వంద కుటుంబాల విలవిల!

ఉదయం లేచింది మొదలు ప్రతి ప్రాణికి అత్యంత అవసరమైనది తాగునీరు. ఈ కాలనీలో భూగర్భ జలాల నుంచి బోర్ల ద్వారా నీరు తోడాలంటే త్రీ-ఫేస్ కరెంట్ ఉండి తీరాలి. అయితే, గత 48 గంటలుగా త్రీ-ఫేస్ విద్యుత్ ముఖం చాటేయడంతో కాలనీలోని బోర్ల మోటార్లన్నీ పూర్తిగా మూలపడ్డాయి. ఫలితంగా, దాదాపు 100కు పైగా కుటుంబాలు చుక్క తాగునీరు కూడా దొరక్క అల్లాడిపోతున్నాయి. చిన్న పిల్లలు, పాలు తాగే పసిపాపలు, వృద్ధులు నిత్యావసరాలకు, నీరు లేక అల్లాడుతుంటే.. ఆ కంటిచూపు తమకు తగలనట్లే విద్యుత్ అధికారులు వ్యవహరిస్తుండటం అత్యంత దారుణం.

ఆఫీసుల్లో ఫోన్లు వదిలేసి పరార్.. బాధ్యత అడిగితే లైన్‌మెన్ల జులుం!

ఈ ఘోరమైన సమస్యపై కాలనీవాసులు గత రెండు రోజులుగా కరెంట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా, రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినా అక్కడి ఏఈ (రాజు) గానీ, సిబ్బంది గానీ కనీసం స్పందించిన పాపాన పోలేదు. ప్రజల కష్టాలను తీర్చాల్సిన లైన్‌మెన్లకు ఫోన్ చేస్తే.. బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సింది పోయి, తమ అహంకారాన్ని ప్రదర్శిస్తూ "మా నెంబర్లు మీకు ఎవరు ఇచ్చారు?" అంటూ కాలనీవాసులపైనే దురుసుగా, కరుకుగా విరుచుకుపడుతున్నారు. ప్రజల ఫిర్యాదులు వినకుండా ఉండేందుకు, ఆఫీసుల్లోనే అఫీషియల్ ఫోన్లను వదిలేసి బాధ్యతారహిత్యంగా చెక్కేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

"మేము నెలనెలా ముక్కుపిండి బిల్లులు వసూలు చేసేటప్పుడు ఉన్న శ్రద్ధ.. సమస్య వచ్చినప్పుడు ఎందుకు లేదు? త్రీ-ఫేస్ మోటార్లు నడవక నీళ్లు లేక చస్తున్నాం.. ఈ నరకానికి సమాధానం చెప్పే నాథుడే లేడా?" అని కాలనీవాసులు కన్నీటితో, కడుపు మంటతో ప్రశ్నిస్తున్నారు.

కలెక్టర్ గారూ.. ఈ అరాచకానికి అడ్డుకట్ట వేయండి!

ప్రజా సమస్యల పట్ల ఇంతటి తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ, విధులకు ఎగనామం పెట్టిన స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ (రాజు), అలాగే బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ ప్రజలపై జులుం ప్రదర్శిస్తున్న లైన్‌మెన్లపై ఉన్నతాధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ ఈ తీవ్రమైన నీటి, విద్యుత్ సంక్షోభంపై తక్షణమే స్పందించి, శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీకి త్రీ-ఫేస్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కాలనీ ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# రోజు 2,172 శ్రామికులు భాగస్వామ్యం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 8: బండి ఆత్మకూరు మండలంలో ప్రతిరోజ2,172



మంది శ్రామికులు ఉపాధి పనులలో పాల్గొంటున్నారని అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వసుధా రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఉన్న పేరును వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవికా మిషన్ గా మార్చుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ పథకం జూలై 1 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 100 రోజులపాటు ఉపాధి లభించేదని, ఈ పథకంలో మార్పులు చేసిన తర్వాత 125 రోజుల వరకు పెంచడం జరిగిందని అన్నారు . ఈ పథకం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి ఆదాయ బాధ్యతలను పెంచడంతోపాటు శాశ్వత మౌలిక వసతులను కల్పించడం అని అన్నారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను ఎంపీపీ సంజీవరెడ్డి, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి ఆవిష్కరించారు. తాసిల్దార్ పద్మావతమ్మ మాట్లాడుతూ, మండలంలో సర్ ప్రోగ్రాం ద్వారా ఓటరు సవరణ కార్యక్రమం 60 శాతం అన్నారు. సర్ ప్రోగ్రాం కు నాలుగు రోజుల వ్యవధి ఉన్న కారణంగా ఓటర్లందరూ జాగ్రత్త వహించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయంపై బూతు లెవెల్ ఏజెంట్లు అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ వాసుదేవుడు మాట్లాడుతూ మండలంలో పక్కా గృహాల కొరకు 1092 మందితో ప్రతిపాదనలు పంపగా, వారిలో 950 మంది గృహాలు నిర్మించేందుకు అర్హత పొందారని, 141 మంది అనర్హులయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# అహోబిలం మాజీ సీఏవో పార్థసారథి పై చీటింగ్ క్రిమినకేసులు ఉన్నాయి

**● ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ● నాపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా, లేదంటే మీ ఇంటికి వస్తా! ● ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 8, పల్లె వెలుగు నాపై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు నిరూపిస్తే సీఎం సమక్షంలో నేను రాజీనామా చేసి, రాజకీయాలకు దూరంగా ఉంటానని, వాస్తవాలు నిరూపించ లేకపోతే గంగుల నాని ఇంటి దగ్గరికి వస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హెచ్చరించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ గంగుల నానీ నాపై చేసిన ఆరోపణ పైన అహోబిలంలో డెబిట్ కు నేను సిద్ధం,
నువ్వు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మీరు చేసిన ఆరోపణలు సాయంత్రం లోపల నిరూపించలేక పోతే గంగుల నాని ఇంటి మీదికి వస్తా అంటూ హెచ్చరించారు. అలాగే తమిళనాడుకు తలనీలాల టెండర్ అంశంలో గంగుల నాని చూపిస్తున్న ఒప్పంద పత్రాలు ఆయనకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. టెండర్ల విషయంలో స్పష్టత లేకపోవడం వల్లే తాము అభ్యంతరం తెలిపామని, దాన్ని అడ్డుకున్నామని స్పష్టం చేశారు. మాజీ సి ఎ ఒ పార్థసారధి పై ఇతర రాష్ట్రాల్లో చీటింగ్, క్రిమినల్ కేసులు ఉన్నాయని, రాంచీ కోర్టు ఆయనను "పర్మనెంట్ అంబాసిడర్"గా ప్రకటించారని ఆరోపించారు. అలాంటి వ్యక్తిపై నమ్మకం లేకపోవడం వల్లే టెండర్ల విషయంలో సందేహాలు వ్యక్తం చేస్తున్నామని అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యల కారణంగా టెండర్లను వాయిదా వేస్తున్నట్లు సీఏవో అధికారికంగా లేఖ ఇచ్చారని తేలిపారు. టెండర్లు వాయిదా పడిన తర్వాత కూడా తమిళనాడు సంస్థతో ఒప్పందం ఎలా జరిగిందో గంగుల నాని సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# కస్తూరిబా విద్యార్థులకు వైద్య పరీక్షలు.





రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గత రెండు రోజులుగా విద్యార్థినులు గొంతు నొప్పి మరియు జలుబు వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్న సమాచారం మేరకు జిల్లా విద్యాశాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల పర్యవేక్షణలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీష్ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో శిశువైద్య నిపుణులు డాక్టర్ అనిత, జనరల్ మెడిసిన్ డాక్టర్ ప్రియాంక మరియు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తో కూడిన ప్రత్యేక వైద్య బృందం పాఠశాలకు చేరుకుని, విద్యార్థినులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన అనంతరం, ప్రస్తుతం నెలకొన్న వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, దీనిలో భాగంగానే విద్యార్థినులు వైరల్ ఇన్ఫెక్షన్‌కు గురయ్యారని వైద్యులు స్పష్టం చేశారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తూ, విద్యార్థినులు తగినంత విశ్రాంతి తీసుకోవాలని, నిరంతరం వేడి నీటిని మాత్రమే త్రాగాలని సూచించారు. అంతేకాకుండా, గొంతు నొప్పి లక్షణాలు ఉన్న విద్యార్థినులు కొంతకాలం పాటు ప్రత్యేక గదుల్లో ఉండటం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని వైద్యుల బృందం పాఠశాల యాజమాన్యానికి మరియు సిబ్బందికి సూచించారు.

# ప్యాపిలిలో ఘనంగా వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు





పల్లె వెలుగు – ప్యాపిలి ?ప్యాపిలి పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, బోరామల్లి, భువనేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు.

?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీఇంబర్స్మెంట్ వంటి పథకాలతో ఆయన పేదల పెన్నిధిగా మారారు. ఆయన ఆశయాల సాధన కోసం, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిల నాయకత్వంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండయ్య,ప్రభాకర్ రెడ్డి బోరామల్లి,రజని, రాము, సుంకయ్య,సోమశేఖర్,పాండు,రఘు,బాలరంగయ్య, ఎర్రిస్వామి, బంగినాగరాజు,పర్వతం శ్రీనివాసరెడ్డి,మద్దిలేటి,రంగనాయకులు,జయరామయ్య, రామూర్తి, రమేష్, నేరడు చెర్ల చంద్ర, మద్దయ్య,హరి, రామానాయుడు, నాగరాజు, వెంకటేష్, నాయుడు పాల్గొన్నారు.

# ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలి.. డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, స్టేట్ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి





పల్లె వెలుగు –ప్యాపిలి బిఎల్ఎ లు ప్రతి ఓటర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ స్టేట్ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి అన్నారు.డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్యాపిలి పట్టణంలో 'ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ పై టీడీపీ మండల విభాగం యూనిట్ ముఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ?ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్యాపిలి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియ ఎంతవరకు వచ్చింది, ఇంకా ఎంత శాతం పూర్తి కావాల్సి ఉందనే అంశాలపై విస్తృతంగా చర్చించారు. కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు, మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం వంటి అంశాలపై సమీక్షించారు. ?"బిఎల్ఓలు, బిఎల్ఏలు ఇద్దరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి. ప్రతి ఒక్క యూనిట్ ఇన్‌చార్జ్ అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయాలి. ప్యాపిలి పట్టణంలో ఇప్పటివరకు 60 శాతం ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని మిగిలిన 40 శాతం ప్రక్రియను కూడా యుద్ధప్రాతిపదికన త్వరలోనే పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, కార్యకర్తలు, బాధ్యులు చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ రామ్మోహన్ మూర్తి, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ సుదర్శన్, ప్రస్తుత అధ్యక్షులు మధు, నాగేంద్ర, వీరాంజనేయులు
స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఓటరు నమోదు ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్యాములు నిండేన, కేసికి నీరు వచ్చేనా

**● వెంటాడుతున్న "ఎల్ ని నో" ● వెలవెలబోయిన కేసి ప్రధాన కాలువలో క్రికెట్ ఆడుతున్న యువకులు ● ఆందోళనలో రైతన్నలు**

దొర్నిపాడు జూలై 8 పల్లె వెలుగు న్యూస్ డ్యాములఎగువ భాగమున వర్షాలు బాగా పడి అన్ని డ్యాములు నిండితేనే కెసి ఆయకట్టుకునీరు వస్తుంది కానీ వర్షాలు పడతాయా డ్యాములు నిండుతాయాఅనే సంసిద్ధంలో రైతులు ఉన్నారు, వర్షాకాలం ప్రారంభమైన వర్షం జాడ లేకపోవడంతో ప్రధాన కాలువైన కేసిలో యువకులు క్రికెట్ ఆట ఆడుకోవడం చూస్తుంటే ఆశ్చర్యంగఉంది,ఇలా అయితే ఎలా వ్యవసాయం చేసేదని రైతులుచర్చించుకుంటున్నారు,వాతావరణంలో ఏర్పడినఎల్ నినో పరిస్థితుల ప్రభావంతో మండలంలో



సరైనవానలుపడకరైతన్నలుతీవ్రఆందోళనచెందుతున్నారు,ఎక్కువ శాతం దొర్నిపాడు మండలంలోని రైతన్నలు కేసి నీరు ఆధారంగా రైతులు పంటలు సాగు చేస్తున్నారు, ప్రధానంగా వరి పంట సాగు ఎక్కువ చేస్తారు, దొర్నిపాడు మండల రైతులకు చెందిన భూములు కేసి కెనాల్ చివరి ఆయకట్టు కావడం వలనకేసీలో నీరు పుష్కలంగా ప్రవహిస్తేనేఇక్కడిరైతుల భూములకు సాగునీరు అందుతుంది,ఇలాంటి పరిస్థితులు ఉన్నఈమండలంలో వాతావరణంలో కలిగిన పరిస్థితుల మూలంగా సరైన వర్షాలు పడకపోవడంతో మినుము పంట తప్ప ఇతర ఏ పంటలు సాగు చేయలేదు వాతావరణంలో ఏర్పడినఎల్ నినో మూలంగా పై ప్రాంతంలో సరైన వర్షాలు పడకపోతే అరకొరకగ కేసీకి నీరు వస్తే మండలంలో వరి పంట సాగు ప్రశ్నార్థకమవుతుంది అని రైతులు ఆందోళనచెందుతున్నారు,

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్.

**ఆదిత్య ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్.**





ఆదోని (పల్లె వెలుగు): ఆదోనిలో అత్యధిక యూరియా అమ్మకాలు నమోదైన ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్
ఈ రోజు జాయింట్ కలెక్టర్ ఆదోనిలో 08-07-2026 నాటికి అత్యధిక ఎరువుల అమ్మకాలు నమోదైన ఆదిత్య ట్రేడర్స్, ఆదోని ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా గత ఆర్థిక సంవత్సరం (2025--26) మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026--27)లో యూరియా అమ్మకాల వివరాలను పరిశీలించారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 13,565 యూరియా బస్తాలు విక్రయించగా, 2026--27 ఆర్థిక సంవత్సరంలో 08-07-2026 నాటికే 5,882 యూరియా బస్తాలు విక్రయించబడినట్లు గుర్తించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఇప్పటికే సుమారు 40 శాతం అమ్మకాలు నమోదు కావడంపై జాయింట్ కలెక్టర్ డీలర్‌ను వివరణ కోరారు. దీనికి స్పందించిన డీలర్, ఇప్పటివరకు జరిగిన అన్ని యూరియా అమ్మకాలు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే నిర్వహించినట్లు తెలిపారు. అలాగే వచ్చే నెల నుండి రైతుల యూరియా కొనుగోళ్లు తగ్గే అవకాశం ఉన్నందున అమ్మకాలు కూడా తగ్గే అవకాశముందని వివరించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ స్పీక్ యూరియామరియు ఆర్ ఎఫ్ సి ఎల్ యూరియా ముగింపు నిల్వలను భౌతికంగా పరిశీలించి, వాటిని ఏపీ ఏఐఎంఎస్మరియు ఐఎఫ్ఎమ్ఎస్ స్టాక్‌లతో సరిపోల్చాలని అధికారులను ఆదేశించారు.
ఆదేశాల మేరకు నిర్వహించిన పరిశీలనలో భౌతిక నిల్వలు, ఏపీ ఏఐఎంఎస్ మరియు ఐఎఫ్ఎమ్ఎస్ స్టాక్‌లు పూర్తిగా సరిపోలినట్లు నిర్ధారించబడింది.
ముగింపు నిల్వల వివరాలు స్పీక్ యూరియా-- 78 బస్తాలు (భౌతిక నిల్వలు, ఏపీ ఏఐఎంఎస్, ఐఎఫ్ఎమ్ఎస్ స్టాక్‌లు పూర్తిగా సరిపోలినవి) ఆర్ ఎఫ్ సి ఎల్ యూరియా-- 300 బస్తాలు (భౌతిక నిల్వలు, ఏపీ ఏఐఎంఎస్, ఐఎఫ్ఎమ్ఎస్ స్టాక్‌లు పూర్తిగా సరిపోలినవి) ఈ సందర్భంగా రైతులకు ఎరువుల విక్రయాలు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఏపీ ఏఐఎంఎస్ ద్వారా మాత్రమే నిర్వహించాలని, నిల్వలు మరియు విక్రయాల రికార్డులు ఎల్లప్పుడూ సక్రమంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డీలర్లకు సూచించారు.

# మధుసూదన్ శర్మ కు ఘన సన్మానం.

**సాదాపురం ఇంచార్జి మధుసూదన శర్మను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు.**



ఆదోని (పల్లె వెలుగు): ఇటీవల సాదాపురం మండలానికి భారతీయ జనతా పార్టీ నూతన ఇంచార్జీగా నియామకం పొందిన వెల్లాల మధుసూధనశర్మ ను బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానం చేసారు. తిరుమల నగర్ శ్రీనివాస కళ్యాణ మండ పములో సాదాపురం మండల బిజెపి అధ్యక్షుడు బి.ఉషారాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీలోని ప్రధాన కార్యదర్శి కోసిగయ్య తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ మరియు వివిధ మోర్చాల అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుసూదన శర్మ మాట్లాడుతూ నాపైన నమ్మకం ఉంచి సాదాపురం మండలానికి ఇంచార్జీగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు పివిన్ మాధవ్, కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ,మరీ ముఖ్యంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని

అలాగే అధ్యక్షుడు ఉషారాజు ప్రధాన కార్యదర్శి కోసిగయ్య తో కలిసి సాదాపురం మండలములో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికోసం కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికలలో లోను భారతీయ జనతా పార్టీ జెండాను రెపరెపలాడేలే నిరంతరం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చెయ్యాలని అందుకు తగిన ప్రణాలికలు సిద్ధం చేసుకుంటామని మధుసూదన శర్మ తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమములో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకుంటున్నానని మధుసూధనశర్మ తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది.

**● ఆదోని పట్టణంలోని 6వ వార్డులో ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం**



ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని పట్టణంలోని 6వ వార్డులో నిర్వహించిన ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో, ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, యువ నాయకులు సిద్ధార్థనాయుడు 6వ వార్డు ఇన్‌చార్జ్ అమర్ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎంతోమంది ప్రజలు తమ ఓటర్ల వివరాలను ధృవీకరించుకుంటున్నప్పటికీ, ఇంకా కొంతమంది ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందన్నారు. మరో ఎనిమిది రోజుల్లో ఓటర్ వెరిఫికేషన్ గడువు ముగియనున్నందున, ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తమ వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. వెరిఫికేషన్ చేయించుకోని వారి ఓట్లు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉందని ప్రజలకు తెలియజేశారు. అలాగే ప్రతి కుటుంబం తమ ఓటు హక్కును కాపాడుకునే బాధ్యతతో ముందుకు రావాలని, అవసరమైతే సమీపంలోని బి ఎల్ ఓ లేదా సంబంధిత అధికారులను సంప్రదించి వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఉమాపతి నాయుడు అన్నగారు చెప్పారు.

# గూటుపల్లి రైతులకు ఊరట.

**● నిషేధిత జాబితా నుండి 2074 ఎకరాలు తొలగింపు. ● రైతుల సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి ఫరూక్. ● గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తున్నామని వెల్లడించిన మైనారిటీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.**

పల్లె వెలుగు అమరావతి. నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గం బేతంచర్ల మండలంలోని గూటుపల్లి గ్రామ భూములకు నిషేధిత భూముల జాబితా నుండి విముక్తి కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గూటుపల్లి పరిధిలో నిషేధిత జాబితాలో కొనసాగుతూ వస్తున్న 2074.59 ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ జీవో నెంబర్ - 77ను బుధవారం ప్రభుత్వం జారీ చేసింది. రైతుల వినతి మేరకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని గూటుపల్లి గ్రామ పరిధి లోని 142 సర్వే నెంబర్లలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసినట్లు మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తున్నామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

**వక్ఫ్ ఆస్తుల జాబితాలోకి చేర్చడంతో ఇబ్బందులు**

రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రెవిన్యూ శాఖలో తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో రైతులకు సంబంధించిన, సాగు చేసుకుంటున్న భూములను నిషేధిత 22ఏ జాబితాలోకి చేర్చడం తో పట్టాదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బేతంచెర్ల మండలం గూటుపల్లి గ్రామ పరిధిలోని భూములు కూడా ఆనాడు 22ఏ జాబితా లోకి చేరాయి. గ్రామంలో ఉన్న 215 సర్వే నంబర్లను (195 పట్టా భూములు, 18 సర్వీస్ ఇనామ్ భూములు మరియు 2 ఎండోమెంట్ భూములు) రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22ఏ(1)(సి ) కింద నిర్వహించబడుతున్న నిషేధిత ఆస్తుల జాబితాలో వక్ఫ్ ఆస్తులుగా చేర్చారు. దీని ఫలితంగా దాదాపు 1,000 మంది ఖాతాదార్లు రిజిస్ట్రేషన్లు, పంట రుణాలు, ఇతర ప్రభుత్వ

ప్రయోజనాలను పొందడంలో ఇబ్బందులు మంత్రి ఫరూక్ తెలిపారు. నిషేధిత ఆస్తుల




పడుతూ వచ్చారు. గూటుపల్లి సమస్య మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వద్దకు వచ్చింది. వెంటనే స్పందించిన మంత్రి ఫరూక్ విచారణ చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, వక్ఫ్ బోర్డు సీఈఓ యాకుబ్ భాషా లను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు విచారణ చేసిన అధికారులు గూటుపల్లి గ్రామంలో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చబడి, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనని నివేదించారు. ఫలితంగా 142 సర్వే నంబర్లలోని 2074.59 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22-ఎ(1)(సి) కింద నిర్వహించబడుతున్న నిషేధిత ఆస్తుల జాబితా నుండి తొలగించాలని ఆదేశిస్తూ జీవో నెంబర్ -77 ను ప్రభుత్వం జారీ చేసినట్లు జాబితాలో ఉన్న మరో 613.84 ఎకరాల విస్తీర్ణం గల మిగిలిన 74 సర్వే నంబర్ల విషయంలో తదుపరి సవివరమైన పరిశీలన మరియు ధృవీకరణ అవసరముందని, త్వరలో దీనిని కూడా పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి ఉత్తర్వులు జారీ చేసిందని మైనారిటీ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కాగా తమ గ్రామ సమస్యను, రైతుల ఇబ్బందులను ప్రత్యేకంగా గుర్తించి నిషేధిత జాబితా నుండి తమ భూములను తొలగించడం పట్ల గూటుపల్లి రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# ఓర్వకల్లు మండల బూత్ ఇంచార్జీలకు ఘన సన్మానం

☛ మై టీడీపీ యాప్‌లో 100% 'సిర్' (ూ×=) పూర్తి చేసినందుకు గుర్తింపు

☛ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, సీనియర్ నేత గౌరు వెంకటరెడ్డి





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ూ×=) కార్యక్రమాన్ని 'మై టీడీపీ' యాప్ ద్వారా వంద శాతం విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల బూత్ ఇంచార్జీలకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరితారెడ్డి గారు మరియు టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ గౌరు వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ నిర్దేశించిన లక్ష్యాన్ని 100% పూర్తి చేయడంలో అహర్నిశలు శ్రమించిన ఓర్వకల్లు మండల బూత్ ఇంచార్జీలను ఈ సందర్భంగా వారు శాలువాలు కప్పి, ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఓర్వకల్లు మండల పార్టీ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి గారు మాట్లాడుతూ... నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని బూత్ ఇంచార్జీలు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఈ రికార్డును సాధించారని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సన్మాన మహోత్సవంలో మండలంలోని వివిధ గ్రామాల బూత్ ఇంచార్జీలు, క్లస్టర్ ఇన్చార్జీలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో కమ్యూనిటీ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్...






రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల ఉ జూనియర్ కళాశాల, రుద్రవరంలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ నజియా మున్నీసా బేగం ఆధ్వర్యంలో జూలై 6, 7, 8 తేదీలలో మూడు రోజుల పాటు కమ్యూనిటీ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ ప్రసాద్ ,వైస్ చైర్మన్ లక్ష్మీ , యువరాజు,బాలకృష్ణ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం, ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలు మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలు చేయాలని సూచించారు.

పాఠశాల చైర్మన్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు (స్టెమ్ బూట్)ఆధారిత కార్యకలాపాలు, సైన్స్ ప్రయోగాలు, ఆవిష్కరణల రూపకల్పన, టీమ్ వర్క్ మరియు సృజనాత్మకతపై మూడు రోజుల పాటు శిక్షణ అందించబడింది.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో (స్టెమ్ బూట్ సొల్యూషన్)సంస్థ విశేష సహకారం అందించింది. వారి నిపుణులు విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అందించి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

మూడు రోజుల కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడంతో పాటు, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, ఆవిష్కరణ సామర్థ్యం మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ముఖ్య అతిథులు, ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉయ్యూరులో నూతన తహసిల్దార్ కార్యాలయం ప్రారంభం

ఉయ్యూరు, జులై 8(పల్లె వెలుగు దినపత్రిక): ఉయ్యూరు లో నూతనంగా నిర్మించిన



తహసిల్దార్ కార్యాలయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే, ఉయ్యూరులో ఆర్డీవో కార్యాలయ నిర్మాణానికి రూ. కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కల్తీ పాల బాధితులకు మాజీ సీఎం వైఎస్ జగన్ ఆర్థిక సాయం

రాజమండ్రి, జూలై 08 (పల్లె వెలుగు దినపత్రిక) :- కల్తీ పాల ఘటనలో బాధితులైన



చిన్నారులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాజమండ్రిలోని వైఎస్సార్సీపీ సిటీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్, పార్టీ నాయకుల సమక్షంలో బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఈ సాయాన్ని అందించారు. కల్తీ పాల ఘటనలో రాజమండ్రి రెయిన్బో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న రితిక్ (2 ఏళ్లు), ప్రస్తుతం చికిత్స పొందుతున్న రుహానియా (9 నెలలు) కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్, బీసీ సంఘాల జేఏసీ గౌరవ అధ్యక్షులు మార్గాని నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్గాని భరత్ మాట్లాడుతూ, బాధితుల ఆవేదనను జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి సాయం అందించారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బాధితులను ఆదుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు

# రొయ్యల సీడ్ వేస్తే కుదరదు

కాట్రేనికోన, జూలై 8( పల్లె వెలుగు దినపత్రిక): చేపల చెరువు కొరకు దరఖాస్తు చేసుకొని



గత కొన్నేళ్లుగా రొయ్యల చెరువు సాగు చేస్తున్న దొంతి కుర్రుకు చెందిన కొత్తపల్లి నరసింహమూర్తి పై అధికారులు మండిపడ్డారు. బుధవారం భూగర్భ జల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రత్యూష సంబంధిత చెరువును పరిశీలించారు. గతంలో బాధితులు కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలనకు వచ్చినట్లు ఆమె చెప్పారు. బోరు వాటర్ ను పరిశీలించి ఉప్పునీటిగా తేల్చారు. చెరువు యజమాని కొత్తపల్లి నరసింహమూర్తి సంబంధిత అధికారులకు అన్నింటిలోనూ అడ్డంగా దొరికిపోయారు. కాసేపు చేపల చెరువు అని, మరి కొంతసేపు సాగు చేయడం లేదని, తర్వాత వారం రోజుల్లో సీడ్ వేస్తానని ఆయన అధికారులకు చెప్పారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోరుకు విద్యుత్తు కనెక్షన్ ను సంబంధిత అధికారులు తొలగించారు. ఈ అక్రమ చెరువు వ్యవహారంపై గతంలో భూగర్భ జల వనరు శాఖ అధికారులు నరసింహమూర్తికి నోటీసులు ఇచ్చారు. మరోసారి సీడ్ వేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ అధికారి చలపతి తెలిపారు.

## జాతీయ ఐస్ హాకీలో సత్తా చాటిన జగ్గంపేట విద్యార్థులు

జగ్గంపేట, జూలై 08 (పల్లె వెలుగు దినపత్రిక) :- డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ ఐస్ హాకీ




ఛాంపియన్‌షిప్ 2026లో జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఈ పోటీల్లో సీరపు హరిప్రియ రెడ్డి ఒక గోల్డ్ మరియు ఒక బ్రాంజ్ మెడల్ సాధించగా, సీరపు జస్వంత్ రెడ్డి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో ఒకే పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు పతకాలు సాధించడం ఇదే తొలిసారి అని నిర్వాహకులు తెలిపారు. ఈ విజేతలను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభినందిస్తూ, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ యావత్ జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. విద్యాసంస్థల చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ, మార్కులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, సంపూర్ణ విద్యార్థి లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. విజేతలను డైరెక్టర్ తుమ్మల శ్వేత సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్వేత, బండారు నాగబాబు, జీను మణిబాబు, కె.అభి, లక్ష్మీనారాయణ, కొల్లా శ్రీనివాస్, జ్యోతి, గౌరీ తదితరులు పాల్గొన్నారు

## యానాంలో ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



యానాం, జూలై 08 పల్లె వెలుగు దినపత్రిక) :- యానాంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లాడి కృష్ణారావు మరియు యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్ శివరాజ్ మీనా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను, ఆయన ఆశయాలను వారు స్మరించుకున్నారు. పేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు

# నంద్యాల జిల్లా అభివృద్ధి హామీలను నెరవేర్చాలి .

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు .



పల్లె వెలుగు నంద్యాల రూరల్. కూటమి ప్రభుత్వం నంద్యాల జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, జిల్లాలో దశాబ్దాలుగా నలుగుతున్న పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన జిల్లా ప్రగతిని గాడిలో పెట్టడంలో, సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.

?గతంలో అలగనూరు రిజర్వాయర్ నిర్మిస్తామని రైతులకు, ప్రజలకు పెద్ద ఎత్తున హామీ ఇచ్చారని, ? అయితే ఆ నిర్మాణ పనులను ఎప్పటిలోగా పూర్తి చేసి సాగునీరు అందిస్తారో ముఖ్యమంత్రి తన పర్యటనలో బహిరంగంగా వెల్లడించాలన్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లా కేంద్రంలో 'సీడ్ హబ్' (విత్తన కేంద్రం) ఏర్పాటుకు సంబంధించి అసలు స్థల సేకరణ ఎక్కడ జరిగిందో, పనులు ఎక్కడివరకు వచ్చాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు. డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండలంలో టమోటా రైతులను ఆదుకునేందుకు ప్రతిపాదించిన టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఎంతవరకు పురోగతిలో ఉందో చెప్పాలని, అది కేవలం కాగితాలకే పరిమితమైందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన నిల్వ సౌకర్యాలు, ప్రాసెసింగ్ యూనిట్లు లేక జిల్లాలో టమోటా రైతులు రోడ్లపై పంటను పారబోసుకునే పరిస్థితి నేటికీ మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

?బనగానపల్లె నియోజకవర్గంలోని పీడిత ప్రాంతమైన దద్దనాల చెరువును ఎస్సార్బీసీ కాల్వ ద్వారా కృష్ణా నీటితో నింపి, ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందో పాలకులు సమాధానం చెప్పాలన్నారు. వలసల జిల్లాగా పేరుగాంచిన నంద్యాలలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు. మరోవైపు శ్రీశైలం ముంపు నిర్వాసితులు తమ న్యాయమైన పరిహారం, సమస్యల పరిష్కారం కోసం గత 104 రోజులుగా నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నా కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా చొరవ తీసుకుని, నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యను తక్షణమే పరిష్కరించి ఈ క్షణమే దీక్ష విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

?జిల్లాలో ఆరు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలని జిల్లాలో సాగు, తాగునీరు, నిరుద్యోగం లాంటి ఎన్నో జ్వలంత సమస్యలు ఉన్నాయని, జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు తీసుకురావాలని సూచించారు. జిల్లా అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందని, ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ధ చూపి జిల్లా ప్రగతికి సహకరించాలని, లేనిపక్షంలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను, రైతులను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని రంగనాయుడు హెచ్చరించారు.

# జూలై 18, 19వ తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు.

**● జూలై 11వ తేదీ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు చెస్ ఎంపిక పోటీలు. ● రాష్ట్రస్థాయి చెస్ పోటీల కరపత్రాలు విడుదల చేసిన నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో ఈనెల 18, 19వ తేదీలలో నంద్యాల ఎస్బిఐ కాలనీలో ఉన్న రామకృష్ణ పిజి కళాశాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఈనెల 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, జిల్లా సంఘం



కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్, నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రస్థాయి పోటీల కరపత్రాలు విడుదల చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న సీనియర్ చెస్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారని తెలిపారు.

ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఈ నెల 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఏటా ఒక రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ నంద్యాలలో నిర్వహిస్తున్నామని, నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలలో, ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులందరూ పాల్గొనాలని ఆహ్వానించారు.

జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలు 9010451585 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి పాల్గొన్నారు.

# రికవరీ చేసిన 679 ( విలువ రూ. 1 కోటి 36 లక్షలు )

# మొబైల్ ఫోన్ల ను బాధితులకు అందజేసిన కర్నూలు

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్.








పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. జిల్లా పోలీసు కార్యాలయంలో " 5 వ విడత మొబైల్ రికవరీ మేళా " కార్య క్రమం. ఫ్ట్రిజూ://ఖబతీఅశీశీశ్రీ జూశీశ్రీఱఛెవ.ఱఅ/ఎశీఎఱశ్రీవీష్ట్రవట్ లింకు ను క్లిక్ చేసి సెల్ ఫోన్లు పోగోట్టు కున్న బాధితులు ఆ మొబైల్ ఫోన్ వివరాలు నమోదు చేయండి. ఉచితంగా సెల్ ఫోన్ రికవరీ చేస్తాం ఎలాంటి రుసుము లేదా ఫీజు గాని ఉండదు మొత్తం 5 విడతలలో 3081 మొబైల్స్ (రూ. 6 కోట్ల 20 లక్షల విలువ గల ఫోన్లు ) రికవరీ చేసి అంద జేయడం జరిగింది. బుధవారం కర్నూలు సైబర్ ల్యాబ్ కర్నూలు పోలీసులు రికవరీ చేసిన 679 మొబైల్ ఫోన్ల ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితు లకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరి యంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ల ను బాధిత ప్రజలకు అందజేశారు.

ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు కర్నూలు జిల్లా పోలీసులు సైబర్ ల్యాబ్ పోలీసులు 5 వ విడతలో 679 ( విలువ రూ. 1 కోటి 36 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. ఇప్పటి వరకు మొత్తం 5 విడతలలో 3081 మొబైల్స్ (రూ. 6 కోట్ల 20 లక్షల విలువ గల ఫోన్లు ) రికవరీ చేసి అందజేయడం జరిగింద న్నారు. 1) మొదటి విడతలో 600 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు. 2) రెండవ విడతలో 604 మొబై ల్స్ రూ. 1 కోటి 30 లక్షలు. 3)మూడవ విడతలో 669 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు.4) నాలవ విడతలో 529 మొబైల్స్ రూ. 1 కోటి 10 లక్షలు. 5) ఐదవ విడతలో 679 మొబై ల్స్ రూ. 1 కోటి 36 లక్షలు.ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కుఫ్ట్రిజూ://ఖబతీఅశీశీశ్రీ జూశీశ్రీఱఛెవ.ఱఅ/ఎశీఎఱశ్రీవీష్ట్రవట్ వెళ్ళి పొగోట్టుకున్న మొబైల్ ×వీజు వివరాలు తెలియజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు.మొబైల్ ఫోన్పో గొట్టుకున్న వారు సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు జజు×= పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవ చ్చున్నారు. కేరళ మహ రాష్ట్ర ,ముం బాయి, రాజస్థాన్, కర్ణాటక పలు జిల్లాల నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు.

ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉంద న్నారు. ప్రతి రోజూ ప్రతి పనిలో మొబైల్ ఉపయోగం ఉంటుందన్నారు.ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహరాలు , పర్సనల్ వివరాలు, మొబైల్ బ్యాంకింగ్, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటా చ్ మెంట్స్, పాస్ వర్డ్స్ , సెంటిమెంట్స్, ఇలా చాలా మిస్ అవుతూ ఉంటార న్నారు. మొబైల్స్ పొగొట్టుకున్నప్పుడు క్రిమినల్స్ చేతికి వెళితే బ్యాంకు ఖాతా లను దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పుడు వచ్చే మొబైల్స్ లలో కొత్త సెక్యూ రిటి ఫీచర్స్ వస్తున్నా యన్నారు. తెలుసుకుని యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ఫోన్ హ్యాకింగ్ అయినా,పొగోట్టుకున్న డేటా క్రిమినల్స్ చేతికి వెళ్ళదన్నారు. మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినం దించి ప్రశంసాపత్రాలు అందజేశా రు .నందికొట్కూరుకు చెందిన హిద యతుల్లా ఫోన్‌ను కేరళ నుండి, ఆదోనికి చెందిన రామాంజనేయులు ఫోన్‌ను మహారాష్ట్ర నుండి, దేవరగట్టుకు చెందిన హరికృష్ణ ఫోన్‌ను ముంబై నుంచి, ఆదోనికి చెందిన ఎ. వెంక టేశ్వరరావు ఫోన్‌ను రాజస్థాన్ నుంచి, కర్నూలుకు చెందిన భాను ఫోన్‌ను కర్ణాటక నుంచి రికవరీ చేసి ఇచ్చినం దుకు జిల్లా ఎస్పీ వారికి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎస్పీ వారితో పాటు కర్నూలు ఎఆర్ అడిష నల్ ఎస్పీ కృష్ణమోహన్ సిఐలు మధు సుధన్ రావు ,శివశంకర్, సైబర్ ల్యాబ్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పోలీసులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా వైఎస్సార్

## కాంస్య విగ్రహ ఆవిష్కరణ తరలివచ్చిన జనసంద్రం.



**☛ నంద్యాలలో మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం. రానున్నది జగనన్న పాలన, రాజన్న రాజ్యం : మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ధీమా.**

**☛ కుట్రలతో విగ్రహాలు తొలగించగలరు.. ప్రజల గుండెల్లోని రాజన్నను చెరపలేరు: శిల్పా రవి రెడ్డి .**

**☛ 2వా మొదలైంది.. జగనన్న పాదయాత్రతో బ్లాక్ బస్టర్ హిట్ ఖాయం: శిల్పా రవి రెడ్డి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నేడు దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి కాంస్యవిగ్రహాన్ని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆద్వర్యంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఎర్రబోతుల... మాజీ ఎమ్మెల్యేలు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, నందికోట్కూర్ ఇంచార్జ్ డా. ధారా సుధీర్, ఎమ్మెల్సీలు ఇసాక్ బాష, కల్పలతారెడ్డి, మాజీ మార్కెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్సీ చైర్మన్ డాక్టర్ నౌమన్, శిల్ప భువనేశ్వర్ రెడ్డి ,వైసీపీ ముఖ్యనేతలు కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గృహం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల భారీ ర్యాలీగా బయలుదేరి శ్రీనివాస సెంటర్ కు చేరుకోవడం జరిగింది. వైసీపీ నేతలు డా. వైఎస్సార్ కాంస్యవిగ్రహానికి గజమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నివాసం నుండి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీగా శ్రీనివాస సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం నేతలంతా కలిసి వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు.





నంద్యాల జిల్లా కేంద్రం శ్రీనివాస సెంటర్ నందు

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మహానేత విగ్రహ ఆవిష్కరణకు అశేష జనవాహిని తరలిరావడమే వైఎస్సార్‌పై ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమన్నారు. డాక్టర్ వైఎస్సార్ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ మరువలేదని.. ఆయన బాటలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, సంక్షేమం అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. నంద్యాలలో ఈ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో ఇక్కడున్న వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, ఇక ఇక్కడ విగ్రహం ఏర్పాటు కాదేమో అని కొందరు భావించారని, కానీ ఫైబర్ విగ్రహం స్థానంలో మరింత పటిష్టమైన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి చూపించామన్నారు.

“కుట్రలు పన్ని మహానేత విగ్రహాన్ని తీసేయగలిగారేమో కానీ, ప్రజల గుండెల్లో ఉన్న రాజన్నను ఎవ్వరూ చెరపలేరన్నారు. 2009లో మరణించిన నేతకు 2026లో కూడా ఇంతమంది అభిమానులు ఉన్నారంటే ఆయన ఎంత గొప్ప నాయకుడో అర్థం చేసుకోవచ్చని,” అని శిల్పా రవి రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేవలం మూడు సంవత్సరాల వ్యవధి మాత్రమే ఉందని, ఇప్పటికే మొదటి హాఫ్ (సగం కాలం) పూర్తయిందని, రెండో హాఫ్ మొదలైందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రతో పార్టీ





‘బ్లాక్ బస్టర్ హిట్’ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో నంద్యాల నుంచే విజయప్రస్థానం మొదలుపెట్టి జిల్లాలోని 7 నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుని తీరుతామని సవాల్ విసిరారు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు నంద్యాల పట్టణ ప్రజలకు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

*ఈ కార్యక్రమంలో శ్రీశైలం పరిశీలకుడు పి పి మధుసూదన్ రెడ్డి, డోన్ పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి, నంద్యాల పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, స్టేట్ మహిళ జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, స్టేట్ రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, స్టేట్ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్, స్టేట్ లీగల్ సెల్ సభ్యులు,మాజీ మున్సిపల్ చైర్మన్ మభూన్నిసా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయ శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహేశ్వర రెడ్డి, ఎంపీపీలు ఆర్థర్ సైమన్, శెట్టి ప్రభాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ అమృతరాజు, రసూల్ ఆజాద్, టైలర్ శివ,టి వి రమణ, కారు రవికుమార్, దేవ నగర్ భాష, శివనాగిరెడ్డి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ లీగల్ సెల్ సభ్యులు మాజీ కౌన్సిలర్స్, వైసీపీ ఇన్చార్జిలు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.*

# పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం కామ్రేడ్. జ్యోతి బసు గారికి ఘన నివాళులు :సిపిఎం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పొలిట్ బ్యూరో మాజీ సభ్యులు కామ్రేడ్. జ్యోతిబసు కి సిపిఎం నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ముందుగా జ్యోతిబసు చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సీనియర్ నాయకులు తోట మద్దులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామచంద్రుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, విద్యార్థి యువజన సంఘ నాయకులు ఎమ్మార్ నాయక్, శివ, వీరితోపాటు వీర సేన, భాస్కర్,ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.



అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పాటు పనిచేసి దేశంలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు స్వంతం చేసుకున్న జ్యోతి బసు 1914 జూలై 8న కోల్‌కాతాలో జన్మించారు. కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీకి చెందిన జ్యోతి బసు 1977 నుండి 2000 వరకు వరుసగా 5 సార్లు ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టారు. అంతకు ముందు 1967–69 కాలంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశాడు. సి.పి.ఐ (యం) పోలిట్ బ్యూరో నిర్ణయం వల్ల 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. 2000లో ముఖ్యమంత్రి పదవి నుండి వైదొలిగిన జ్యోతి బసు జనవరి 17, 2010న 96 సంవత్సరాల వయస్సులో మరణించాడు. అతను భారతదేశంలో అత్యధిక కాలం పని చేసిన ముఖ్యమంత్రులు జాబితాలో మూడవ స్థానంలో, సీపీఎం పార్టీ తరపున దేశంలో అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా ఉన్నాడు. జ్యోతి బసు 23 సంవత్సరాల, 137 రోజుల పాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశాడు. సిపిఎం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల అభివృద్ధి ప్రజాస్వామ్య రక్షణకై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని బెంగాల్లో పేద ధనిక తేడాను రూపుమాపేందుకు భూ సంస్కరణ చట్టం తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలందరికీ భూమిని పంచి అందరూ సంతోషంగా ఉండేలా పాలన సాగించినాడని అటువంటి పాలన ఆదర్శంగా తీసుకొని కేరళ త్రిపుర లో అధికారంలోకి వచ్చాయని నేడు మారుతున్న సమాజంలో భాగంగా ప్రజలను కమ్యూనిస్టు పార్టీల వైపు ఆకర్షించడంలో నేటితరం నాయకులు వెనుక పడ్డారని జ్యోతిబసు ని ఆదర్శంగా తీసుకుని రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలను చేపట్టి పార్టీ బలోపేతానికై కృషిచేసి కార్మిక రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరు పూనుకోవాలని అప్పుడే కామ్రేడ్ జ్యోతిబసు కి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు.

# 42 వ వార్డు వైసీపీ మాజీ కౌన్సిలర్ సోపాలపల్లి లక్ష్మీదేవి మృతి.

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 42వ వార్డుఇంచార్జ్ తెలుగుపేట వైయస్ఆర్ సీపీ నాయకులు కిరణ్ కుమార్ వారి మాతృమూర్తి మాజీ కౌన్సిలర్ సోపల పిల్లి లక్ష్మీదేవి ఈరోజు ఉదయం మరణించడం జరిగింది ఆమె పార్థివ దేహానికి మాజీ శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గంగి శెట్టి శ్రీధర్, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ వైసీపీ నాయకులు వేసి నివాళులర్పించారు.

# దేవాలయ భూముల వేలం పాటల్లో తగ్గిన ఆదాయం.

రుద్రవరం. పల్లె వెలుగు :మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయ భూముల కౌలు వేలంపాటల్లో ఆదాయం తగ్గినట్లు అధికారులు తెలిపారు. బుధవారం దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి టి , రామాంజనేయ శర్మ మాట్లాడుతూ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం కు సంబంధించి 22.96 ఎకరాల మాన్యం భూములు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి 2026 –2027 సంవత్సరానికి కౌలుకు వేలం పాటలు నిర్వహించగా రూ 2,82,000 రూపాయలు వచ్చాయన్నారు. గత ఏడాది రూ 3 లక్షల 44000 ఆదాయం రాగా ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆదాయం తగ్గిందన్నారు.ఈ వేలం పాటల్లో నంద్యాల గ్రూపు దేవస్థానంలో ఈవో వేణునాథ రెడ్డి, సిబ్బంది నరసింహ గ్రామ రైతులు పాల్గొన్నారు.





## విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఐఏ సోదాలు

విజయవాడ జులై 8(పల్లె వెలుగు దినపత్రిక): విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వించిపేటలో తెల్లవారుజాము నుంచి ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.వించిపేట గాంధీ బొమ్మ సెంటర్‌లోని ఓనివాస గృహం లో ఎన్ఐఏ బృందం తనిఖీలు చేపట్టింది. స్థానిక పోలీసుల సహకారంతో సోదాలు కొనసాగు తున్నట్లు సమాచారం. సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ఎన్ఐఏ అధికారులు పలు పత్రాలు,ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో వించిపేట ప్రాంతంలో స్థానికంగా ఉన్న ప్రజల భయాందోళనకు గురయ్యారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com